పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూలో జాతీయ సెమినార్ పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25న 'ఇన్నోవేటివ్ టెక్నిక్స్ ఇన్ ఎనిమల్ బయోటెక్నాలజీ అండ్ ఇమ్యునాలజీ ఫర్ డిసీస్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకయ్య తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి శమిత, ఆచార్య మామిడాల ఇస్తారి ఉన్నారు.

కేయూ ప్రొఫెసర్ ఏటూరి జ్యోతికి సంతాపం..

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ ఆచార్యులు ఏటూరి జ్యోతి ఇటీవల మృతి చెందగా, పరిపాలనా భవన ప్రాంగణంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ రామచంద్రం, పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, రమ, చిర్ర రాజు తదితరులు ఉన్నారు.

కేయూ ఆర్ట్స్ విభాగాల ఇన్‌చార్జి డీన్‌గా మనోహర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్ట్స్ విభాగాల ఇన్‌చార్జి డీన్‌గా సోషల్ సైన్సెస్ విభాగాల డీన్ మనోహర్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జ్యోతి మృతి చెందడంతో ఈ ఖాళీ ఏర్పడింది. తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ పదవిలో మనోహర్ కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా రామచంద్రం..

కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా దూరవిద్యా కేంద్ర సంచాలకులు రామచంద్రంను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ రణధీర్‌రెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ పదవిలో రామచంద్రం కొనసాగుతారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న కేయూ టీం

సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ క్రికెట్‌లో కేయూ బోణీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్‌లో కేయూ బోణీ కొట్టింది. కాకతీయ యూనివర్సిటీ వర్సెస్ దేవనగిరి యూనివర్సిటీ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కేయూ టీం నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. రోహిత్‌రెడ్డి 51 పరుగులు, కెప్టెన్ విశాల్ యాదవ్ 51 పరుగులు చేశాడు. బ్యాటింగ్‌కు దిగిన దేవనగిరి యూనివర్సిటీ 35 పరుగులకే ఆలౌటైంది. కేయూ బౌలర్లు సంతోష్ 3 వికెట్లు, విశాల్ యాదవ్ 2, హరిప్రసాద్ 2, ఇబ్రహీం, వరుణ్ ఒక్కో వికెట్ తీశారు. కేయూ క్రికెట్ జట్టును స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వెంకయ్య, కోచ్ మట్టెడ కుమారస్వామి, మేనేజర్ మహమూద్ అలీ అభినందించారు.

శాయంపేట : హైవేపై నిలిపి ఉన్న ఇసుక లారీలు

ఇసుక లారీలా.. మజాకా..

హైవేపైనే బారులు

శాయంపేట, జనవరి 16 : జాతీయ రహదారిపై ఇసుకలారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వందలాది లారీలు హైవేపైనే నిలుపుతుండడంతో ప్రమాదరకంగా మారిందని వాహనచోదకులు వాపోతున్నారు. మండలం 353సీ జాతీయ రహదారిపై మాందారిపేట, కొత్తగట్టుసింగారం, గూడెప్పాడ్ వరకు పెద్ద సంఖ్యలో ఇసుక లారీలు నిత్యం సాయంత్రం అయిందంటే నిలుపుతుండడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. భూపాలపల్లి, కాళేశ్వరం తదితర ప్రాంతాల నుంచి ఇసుకను లారీల్లో వరంగల్, హైదరాబాద్ పట్టణ ప్రాంతాలను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిరోజూ వందలాది ఇసుక లారీలు హైవే పైనుంచి వెళ్తున్నాయి. హైవేపై భారీ వాహనాలు నిలిపి ఉంచొద్దన్న నిబంధనలు పాటించకపోయినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరని అడుగుతున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా clients 1. శ్రీ వనం వినోద్‌వర్మ . S/o. శ్రీ యాదగిరి, 30సం||, వృత్తి : బ్యాంక్ ఉద్యోగి R/O. కాజీబుగ్గ, వరంగల్ మరియు 2. శ్రీమతి T. సౌమ్య w/o. శ్రీ వనం వినోద్ వర్మ 28 సం||, వృత్తి : బ్యాంక్ ఉద్యోగి R/o కాజీబుగ్గ వరంగల్ సిటి గారలు దిని: 16-01-2025 రోజున శ్రీ యతిరాజుల రమేష్ కుమార్ S/o. వెంకట్యార్లు R/o. వడ్డుపల్లి, హన్మకొండ గారల నుండి ఈక్రింది షెడ్యూల్ దాఖలు పరిచిన ప్లాట్‌ను అతను అమ్మమంపగా నా Clients కొనుటకు అంగీకరించి దిని: 16-01-2025 రోజున అగ్రిమెంట్ చేసుకొని కొంత సొమ్మును బయానగా ఇచ్చియున్నారు. మరియు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈక్రింద చూపబడిన షెడ్యూల్ ప్లాట్‌పై ఎవరికైనా, ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ క్రింది అడ్రస్‌కు ఒక వారం రోజుల లోపల వ్రాతపూర్వకముగా తెలుపగలరు. లేని యెడల, నాక్లయింట్స్ నిరాటంకముగా రిజిస్ట్రేషన్ చేసుకొనెదరు. తదుపరి వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

షెడ్యూల్ ప్లాట్: ఖాళీ జాగా 202.00 చ.గ.లు (or) 168.89 చ.మీ. సర్వే నెం 716 వడ్డుపల్లి రెవిన్యూ గ్రామము, హన్మకొండ సిటి, వడ్డుపల్లి GWMC పరిధిలోనిది ఈ క్రింది హద్దులు కలది : తూర్పు : A. సతీష్ బాబుగారి ఖాళీ జాగ, పడమర : 30' Road, ఉత్తరం : J. ప్రవీణ్‌కుమార్ గారి ప్లాట్, దక్షిణం: A. సురేష్ కుమార్, గారి ప్లాట్.

Sd/- **MATHANGI RAMESH BABU** B.A.,LL.M
ADVOCATE, H.No. 1-9-511, Julywada,
Subedari, Hanumakonda, Cell: 8500582419

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ ప్రావీణ్య
- కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 16 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆర్‌అండ్‌బీ, పోలీసు, రవాణా, వైద్యారోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కడిపికొండ ఆర్వోబీ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ వరకూ కొనసాగుతున్న పనులు పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వడ్డేపల్లి చర్చి జంక్షన్ నుంచి గోకుల్ నగర్ వరకు విద్యుత్ లైట్లు వెలిగేలా జీడబ్ల్యూఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో వలంటీర్లను నియమించి ప్రమాదాలు నివారించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నదని, ట్రాఫిక్ అంశాలపై యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారికి గోల్డెన్ అవర్ గురించి తెలపాలని ఆయన పేర్కొన్నారు. రోడ్లకిరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీసులకు సహకరించాలన్నారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డీసీపీ సలీమా, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్..

సంక్షేమ పథకాల అమలుపై సూచనలు, ఆక్షేపణలు తెలియజేసేందుకు కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. హెల్ప్ డెస్క్ ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. ప్రస్తుతం గ్రామాలు, వార్డుల వారీగా నిర్వహిస్తున్న సభలు, పథకాలపై సందేహాలు ఉంటే 1800 425 1115 టోల్ ఫ్రీ నంబర్‌లో ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు.

పట్టుకున్న రేషన్ బియ్యాన్ని చూపుతున్న ఎస్సై దేవేందర్

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హసన్‌పర్తి, జనవరి 16 : హసన్‌పర్తిలోని పద్మశాలి కాలనీలో అక్రమంగా మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఏఎస్సై నందమచారి, పోలీస్ సిబ్బంది గురువారం పట్టుకున్నారు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. హసన్‌పర్తిలోని రేషన్‌కార్డుదారుల నుంచి కొనుగోలు చేసుకున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. వాహనం నడుపుతున్న డ్రైవర్ పల్లెపు రాజును అదుపులోకి తీసుకొని మినీ వ్యాన్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 16 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూసీ సబ్ స్టేషన్ పరిధిలోని కిషన్‌పురా, లష్కర్‌బజార్ ఏరియాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

కాజీపేటలో బైక్ మాయం

బైక్‌ను తీసుకెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి

కాజీపేట, జనవరి 16 : కాజీపేట రైల్వే దేవాలయ సముదాయం సమీపంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన ద్వి చక్రవాహన్ని గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకుపోయిన ఘటన గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గోపాల్‌పూర్‌కు చెందిన గోపి కాజీపేట రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. రైల్వే దేవాలయ సముదాయం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని నిలిపి రైల్వేస్టేషన్‌లోకి వెళ్లి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. దీంతో సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి తీసుకుపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని చెప్పారు.

తాగునీరు ఇవ్వరా?

ఎంపీడీవోను నిలదీసిన దళితులు

శాయంపేట, జనవరి 16 : మండలంలోని కొప్పుల గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవోను తమకు తాగునీరు ఇవ్వరా? అంటూ దళితులు నిలదీశారు. ఎంపీడీవో ఫణిచంద్ర గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కోసం కొప్పులకు వెళ్లారు. బైక్‌పై వెళ్తున్న ఎంపీడీవోను కొందరు అడ్డుకున్నారు. దళిత కాలనీలో తాగునీరు ఇవ్వరా? అంటూ ప్రశ్నించారు. బావిలో పాకురు పేరుకుపోయిందని, ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రూ. 5 లక్షల వర్క్ చేశారని, ఆ పని ఏమైందని అడిగారు. దీంతో ఎంపీడీవో కాలనీ వాసులతో వెళ్లి బావిని పరిశీలించారు. క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. లీకేజీలు కాకుండా క్లిప్స్ బిగించాలని, మరోసారి ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

జాతరలో పోగొట్టుకున్న బంగారం అప్పగింత

ఐనవోలు ఆలయ ఆవరణలో పోగొట్టుకున్న పుస్తెలతాడును అప్పగిస్తున్న ఎస్సై శ్రీనివాస్

ఐనవోలు, జనవరి 16 : ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర బ్రహోత్సవాల్లో పోగొట్టుకున్న పుస్తెల తాడును ఐనవోలు పోలీసులు గురువారం బాధితులకు తిరిగి అప్పగించారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన యాట స్వప్న తన పుస్తెలతాడు ఆలయ సమీపంలో పడిపోయినట్లు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా 2 తులాల పుస్తెలతాడును దొరకబట్టి తిరిగి గురువారం బాధితులకు అప్పగించారు.

సింగరేణి బొగ్గు పక్కదారిపై ఇంటెలిజెన్స్ ఆరా

'నమస్తే' కథనానికి స్పందన

కమలాపూర్, జనవరి 16 : సింగరేణి బొగ్గు పక్కదారిపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరాతీసినట్లు తెలిసింది. భూపాలపల్లి నుంచి ఉప్పల్ రైల్వేయార్డుకు బొగ్గు తరలింపు కోసం టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ బొగ్గును బ్లాక్ మార్కెట్‌కు తరలించి విక్రయించడంపై 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన 'సింగరేణి బొగ్గు పక్కదారి' అనే కథనంపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం. కాంట్రాక్టర్ లారీలను యార్డుకు తరలించకుండా పక్కదారి పట్టించడంపై చర్చనీయాంశమైంది. బొగ్గు ఎక్కడికి తరలించి అమ్ముతున్నారని అధికారులు ఆరా తీస్తున్నారు.

ఆలయంలోనూ రాజకీయాలా?

- ఐనవోలు బ్రహోత్సవాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అగౌరపర్చారని నందనం సొసైటీ వైస్ చైర్మన్ విమర్శ

ఐనవోలు, జనవరి 16 : ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర బ్రహోత్సవాల సందర్భంగా ఆలయంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులను అగౌరవ పరిచినట్లు నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి దర్శనానికి వచ్చిన చందర్‌రావు, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ గుంషావళి, ఒంటిమామిడిపల్లి మాజీ ఎంపీటీసీ రాజుకు ఆలయ సంప్రదాయం ప్రకారం కండువా, లడ్డూ ప్రసాదం అందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ స్థాయి నాయకుల నుంచి మొదలుకొని మండలాధ్యక్షుడి వరకు ప్రతి ఒక్కరికీ కండువా, లడ్డూ ప్రసాదం అందజేశారని మండిపడ్డారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజూ ఆలయంలో రాజకీయాలు చేయలేదన్నారు. ఆలయాధికారులు రాబోయే రోజుల్లో అందరికీ సమాన గౌరవం కల్పించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రేపు త్యాగరాజస్వామి ఆరాధన సంగీతోత్సవాలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : బాలసముద్రంలోని సామ జగన్మోహన్ స్మారక భవనంలో ఈ నెల 18న ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు వరంగల్ విద్యారణ్య అర్థధర్మ రక్షణ సంస్థ ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ స్వామి వారి ఆరాధన సంగీతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు భద్రకాళీ శేషు తెలిపారు. గురువారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సీపీ అంబర్ కిశోర్ ఝా, భద్రకాళీ దేవస్థానం ఈవో శేషుభారతి పాల్గొంటారని తెలిపారు.

గీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కాజీపేట, జనవరి 16 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మరణించిన, తీవ్రంగా గాయపడిన గీత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కాజీపేటలో గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన గురువారం ఆ సంఘ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులకు అందించాలన్నారు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించడంలో జాప్యం చేస్తున్నందున ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి నిరసన కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మోడెం రాజేందర్ గౌడ్, బత్తిని రాజేందర్ గౌడ్, నాగపూరి రాజయ్య గౌడ్, తాళ్లపల్లి శ్యాం గౌడ్, పిల్లల కుమారస్వామి గౌడ్, బుంగాని రాజేంద్రప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

బావుల కింద జోరుగా వరినాట్లు

శాయంపేట, జనవరి 16 : మండల పరిధిలో యాసంగి వరి నాట్లు బావుల కింద జోరందుకున్నాయి. శాయంపేట, ఆరెపల్లి, మైలారం, పత్తిపాక, సూరంపేట, గట్లకానిపర్తి, పెద్దకోడెపాక, జోగంపల్లి, కొప్పుల, కాట్రపల్లి గ్రామాల పరిధిలో సాగులో రైతులు నిమగ్నమయ్యారు. బావుల్లో నీళ్లున్న రైతులే వరి సాగు చేస్తున్నారు. చెరువుల్లో సమృద్ధిగా నీళ్లు లేకపోవడంతో చివరి వరకు అందకపోతే పరిస్థితి ఏంటని ఆలోచిస్తున్నారు. గతేడు నీళ్లు లేక చివరి దశలో పంటలు ఎండిపోయాయని గుర్తు చేస్తున్నారు.

మాందారిపేట శివారులో నాటేసేందుకు వరి నారు తీస్తున్న కూలీలు

రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

కాజీపేట, జనవరి 16 : రైలు కిందపడి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెండ్యాల్ –కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య వ్యక్తి బుధవారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే అధికారుల నుంచి సమాచారం వచ్చింది. జీఆర్పీ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వయసు 65–70 ఏండ్ల మధ్య ఉంటుందని, 5.6 అడుగుల ఎత్తు , ఎడమ చేతికి గడియారం, కుడిచేతికి వెండి బేడి ఉన్నదని, తెలుపు రంగు షర్ట్, ధోతి, బనియన్‌పై ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్ ఫొటో, కకిరాల అని రాసి ఉందన్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదని, మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించామన్నారు. సంబంధికులుంటే కాజీపేట జీఆర్పీ ఎస్‌హెచ్‌వో లేదా 8712658609, 8712569496 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైల్లో నుంచి జారి పడి ఒకరికి గాయాలు..

కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఓ ప్రయాణికుడు ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడగా, తీవ్ర గాయాలయ్యాయి. సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైల్లో నుంచి వరంగల్ దేశాయిపేటకు చెందిన ప్రశాంత్ (28) ప్రమాదవశాత్తు జారి పడ్డా. దీంతో ప్రశాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో ప్రశాంత్‌ను నగరంలోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 43మందికి జరిమానా

సుబేదారి, జనవరి 16 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 43మంది వాహనదారులకు రూ.53,600 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి రూ.3,750 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

ఆర్వోబీపై ధ్వంసమైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయిని

సమస్యల పరిష్కారానికి కృషి

కడిపికొండ ఆర్వోబీ పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, జనవరి 16 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కడిపికొండ ఆర్వోబీని ఆయన సంబంధిత అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్వోబీ నిర్మించి చాలా ఏండ్లు అవుతున్నదని, అవసరమైన మరమ్మతులు చేసేందుకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశ్రీ రజాలీ, ఆర్డీవో రమేశ్ రాథోడ్, తహసీల్దార్ భావ్‌సింగ్, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్, మాజీ కార్పొరేటర్లు అబూబక్కర్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

పసరకాల, జనవరి 16 : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరకాల స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో స్వాధీనం చేసున్న వాహనాలకు శుక్రవారం వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహిస్తామని, ఆసక్తి గల వారు వాహనం అప్‌సెట్ ప్రైజ్‌పై 50శాతం డబ్బులను డిపాజిట్‌గా చెల్లించాలని తెలిపారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ యూత్ నాయకుడికి నివాళి

పరకాల, జనవరి 16 : అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకునికి ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కాగా, గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అతడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శనిగరపు రజిని, మార్క రఘుపతి, ఏకు రాజు, శనిగరపు నవీన్, రవి, బొట్ల నరేశ్, శ్రీనివాస్, సుజయ్ రానా పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

దామెర, జనవరి 16 : మండల కేంద్రంలో ఈ నెల 18వ తేదీన రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ గురువారం తెలిపారు. పరకాల సబ్‌డివిజన్ పరిధిలోని దామెర, పరకాల టౌన్, పరకాల రూరల్, నడికూడ, ఆత్మకూరు, శాయంపేట మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ సదస్సుకు హాజరు కావాలని, విద్యుత్ సమస్యలు– పరిష్కారాలు అనే అంశంపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తామన్నారు.

కమలాపూర్ : మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద రాజు

లక్ష డప్పుల సన్నాహక ప్రదర్శనకు తరలిరావాలి

ఎల్కతుర్తి/కమలాపూర్, జనవరి 16 : ఈ నెల 20న హనుమకొండలో నిర్వహించే వేల గొంతులు, లక్ష డప్పుల సన్నాహక భారీ ప్రదర్శనకు మాదిగలు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ కోరారు. గురువారం ఎల్కతుర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఈర రమేశ్, నాయకులు ఎల్తూరి సురేశ్, బొక్క రాజేశ్, సిలువేరు భిక్షపతి పాల్గొన్నారు. అలాగే కమలాపూర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాట్లాడుతూ.. సన్నాహక ప్రదర్శనకు మాదిగలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో చిలువేరు సంపత్, అంకిల్ల రాజు, నద్దునూరి ప్రసాద్, శనిగరపు రవీందర్, ఇనుముల చంద్రమౌ